సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 02 | సంచిక : 168 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | గురువారం, 13 నవంబర్ 2025 | పేజీలు : 04



కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై

## కలెక్టర్ సీరియస్

3



2లో.

# సకాలంలో పనులు పూర్తి చేస్తాం..

## మేడారంలో మంత్రుల పర్యటన

భక్తులకు అసౌకర్యం కలుగకుండా.. అనుకున్న సమయానికి పనులు పూర్తి చేస్తామని, రెండు వందల ఏళ్లు చెక్కుచెదరకుండా ఉండేలా పనులు చేపడుతున్నామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. బుధవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్, మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్ బుధవారం మేడారంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించి అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడారు.

- మన చౌరాస్తా, ములుగు





# వివేకానందుడి స్ఫూర్తితో ముందుకు సాగాలి

- వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద

4లో



# సకాలంలో పనులు పూర్తి

- మేడారంలో మంత్రుల పర్యటన
- సమ్మక్క, సారలమ్మ ఆలయ పునర్నిర్మాణ పనుల పరిశీలన



**ములుగు, మన చౌరాస్తా :** మేడారంలో తెలంగాణ మంత్రులు బుధవారం పర్యటించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ మేడారం చేరుకుని... ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఆపై వనదేవతలను దర్శించుకున్నారు. అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా పనులు జరుగుతున్నాయని.. అనుకున్న సమయానికి పనులు పూర్తి చేస్తామని, రెండు వందల ఏళ్లు చెక్కుచెదరకుండా ఉండేలా పనులు చేపడుతున్నామని మంత్రి పొంగులేటి అన్నారు. పదికోట్ల మంది భక్తులు వచ్చినా దర్శనానికి ఇబ్బందులు లేకుండా పనులు చేస్తున్నామని తెలిపారు. ఆదివాసీల మనోభావాలను గౌరవిస్తూ పనులు చేస్తున్నామని, ఆదివాసీ పూజారుల ఆలోచనతోనే పనులు జరుగుతున్నాయని మంత్రి పొంగులేటి వెల్లడించారు. గతంలో మేడారంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని.. సీఎం రేవంత్ రెడ్డి వచ్చాక మేడారం అభివృద్ధి జరుగుతోందని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని, దీనిపై కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కలిసి ప్రధాన మంత్రిని నరేంద్ర మోడీని ఒప్పించాలని మంత్రి సీతక్క కోరారు. మేడారం మహాజాతర నాటికి పనులు పూర్తవుతాయని.. జాతర నాటికి పనులు పూర్తి చేస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. కాగా, బుధవారం ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారానికి హెలికాప్టర్ లో చేరుకున్న రాష్ట్ర మంత్రులతో పాటు మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేవిస్ శ్రీనివాసరాజుకు కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పీ శబరిష్ పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.



## విద్యార్థుల జీవితాలతో సర్కారు చెలగాటం

**ఫీజు రియింర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లను విడుదల చేయాలి**

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన**

**హుస్నాబాద్, మన చౌరస్తా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) హుస్నాబాద్ మండల కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ ఆరోపించారు. శుక్రవారం రోజున పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్ ఫీజులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు నిరసన వ్యక్తం చేస్తూ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 6 సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న 8400కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల విడుదల చేయాలని గత నాలుగు రోజులుగా ప్రైవేటు డిగ్రీ కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు, మెడికల్ కళాశాలలు, స్వచ్ఛందంగా వారికి వారే కళాశాలను బంధు చేసి నిరసన వ్యక్తం చేసిన రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందని విమర్శించారు. ప్రభుత్వ తీరుతో పేద విద్యార్థులు నష్టపోతున్నారని, చదువులకు దూరమై ఒకేసారి పరీక్షలు రాయాలంటే విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురి కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని దాంతో విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కిషోర్, మహేష్,రాజు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ రక్షణ కోసం చలో ఢిల్లీ



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఈనెల 26న జాతీయ రాజ్యాంగ రక్షణకై చలో ఢిల్లీ కార్యక్రమ వాల్ పోస్టర్‌ను బుధవారం బచ్చన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విజ్ఞాన భవన్ వద్ద రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్యాల బాలనరసయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుట్టి సత్యనారాయణ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి ఎంతకైనా పోరాటం చేయాలని, రాజ్యాంగ హక్కులను సాధించడానికే జాతీయ మాలమహానాడు ఛలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. పార్లమెంట్ కు అంబేద్కర్ పేరు పెట్టాలి జాతీయస్థాయిలో మాల, మహార్ అనుబంధ కులాల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని శాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, రోస్టర్ జీవో నెం. 99, జీవో నెం. 29 రాజ్యాంగ వ్యతిరేకం తక్షణమే పునః సమీక్షించాలని ప్రైయివేటు రంగంలో రిజర్వేషన్ల చట్టం తీసుకురావాలని ఎస్సీ రిజర్వేషన్ల శాతాన్ని 15 నుండి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. దళితులపై దాడులను అరికట్టి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, న్యాయస్థానాల్లో రాజ్య సభలో రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. భారత రాజ్యాంగాన్ని అన్ని ప్రాంతీయ భాషల్లో నాన్ డీటైయిల్డ్ గా విద్యార్థులకు అందించాలన్నారు. కరెన్సీ నోట్లపై భారతరత్న అంబేద్కర్ ఫొటోను ముద్రించాలని బ్యాగరి, కాటికాపరులకు జాతీయస్థాయిలో తగిన గుర్తింపుతో పాటు కేంద్ర ప్రభుత్వం గౌరవ వేతనం అందించాలని కోరారు రాజ్యాంగ పీఠికను ప్రేయర్లలో తప్పకుండా చదివేల చేయాలని నవంబర్ 26న జరిగే చలో ఢిల్లీని విజయవంతం చేయడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలిని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నరసయ్య, జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీరాం వెంకటేష్, డా. వెంకన్న బాబు, బచ్చన్నపేట మండల అధ్యక్షుడు తమ్మడి మహేందర్, సానాది క్రాంతి, మద్దూరి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముందు సీపీఐ ధర్నా




**హనుమకొండ, మన చౌరాస్తా :** హన్మకొండ జిల్లాలో రైస్ మిల్లర్ల అక్రమాలకు అడ్డుకట్ట వేయడంలో అధికారులు విఫలమయ్యారని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సమస్యల్ని పరిష్కరించడం కోసం అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇవే డిమాండ్లపై బుధవారం హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భిక్షపతి మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా జిల్లాలో రైస్ మిల్లులు రైతులను తరుగు, తాలు, రవాణా పేరుతో ఇబ్బందులకు గురిచేయడమే కాకుండా, ప్రభుత్వాన్ని కూడా పెద్ద ఎత్తున మోసం చేస్తున్నారని, ఈ విషయంలో అధికారుల నిర్లక్ష్యం వహించడమో లేదా సహకరించడమో చేయకపోతే ఇలా ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. తరుగు రూపంలో నే రైతులకు కోట్లల్లో నష్టం వాటిల్లుతుందని దీనికి కారణం రైస్ మిల్లులు మాత్రమే కాదని అధికారులు కూడా కారణం అన్నారు. మొత్తం జిల్లాలోని రైస్ మిల్లుల ను నెలకోసారి పౌర శాఖ అధికారులు తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. మొంతా వర్షాలకు దెబ్బతిన్న ధాన్యాన్ని నాణ్యత పేరుతో కొనుగోళ్లు ఆపొద్దని ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి డిమాండ్ చేశారు . ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ , సిరబోయిన కరుణాకర్ , జిల్లా నాయకులు మద్దెల ఎల్లేశ్ , ఎదునూరి వెంకటరాజం, నేదునూరి రాజమొగిలి, కర్రె లక్ష్మణ్, కొట్టేపాక రవి, మునిగాల భిక్షపతి , జక్కు రాజు గౌడ్,ఈషబోయిన శ్రీనివాస్ ,అలువాల రాజు, రాజేందర్, దొమ్మటి ప్రవీణ్, జూకంటి పద్మ , కొట్టె వెంకటేష్ తదితరులతో పాటు పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.





# కేంద్రాల నిర్వహణ పక్కగా ఉండాలి

- **చదువు, ఆరోగ్యం రెండు ముఖ్యమే**
- **మెరుగైన వైద్యం అందాలి**
- **కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ, మన చౌరాస్తా :** ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ పక్కగా ఉండాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా హెచ్చరించారు. బుధవారం ఆయన జిల్లాలోని బచ్చన్నపేట మండలంలో పర్యటించారు. ముందుగా తమ్మడపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, ఆలస్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం బచ్చన్నపేట ఐకేపీ కేంద్రాన్ని పరిశీలించారు. నిర్వాహకుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించని, కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయని వారిపై చర్యలకు ఆదేశించారు. ఆ తర్వాత కేజీబీవీకి వెళ్లి ముందుగా స్టాఫ్ తో మాట్లాడి మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం పెడుతున్నరా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పదో తరగతికి సంబందించి సిలబస్ ఎంత వరకు వచ్చింది.. పరీక్షలకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ గురించి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ భోజనం ఎలా ఉంటుంది.. మెనూ ప్రకారమే పెడుతున్నరా.. అని ఆరా తీశారు. చదువు, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయద్దని సూచించారు. తదనంతరం పీహెచ్‌సీని సందర్శించారు. చివరగా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లిన కలెక్టర్ రెవిన్యూ పరంగా ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్, సివిల్ సప్లై, మార్కెటింగ్, మెడికల్ అధికారులు పాల్గొన్నారు

# సీపీఐ ఖమ్మం సభను జయప్రదం చేయండి

- **సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్**



చేర్యాల, మన చౌరాస్తా : పీడిత తాడిత ప్రజల జీవితాలకు భరోసా కల్పించేందుకు దేశ స్వాతంత్ర్యని కంటే ముందే ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత జయంతి ఉత్సవాల ముగింపు బహిరంగ సభ డిసెంబర్ 26న ఖమ్మం కేంద్రంగా జరగనుందని ఈ బహిరంగ సభను జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ పిలుపునిచ్చారు. శత జయంతి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత గడ్డపై కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి ఈ డిసెంబర్ 26వ తేదీ నాటికి వందేళ్లు పూర్తి అవుతుందని, భారతక మ్యూనిస్టు పార్టీ స్వాతంత్ర సంగ్రామంలో బానిస సంకెళ్ళ నుండి భరత మాత విముక్తి కోసం కమ్యూనిస్టు కార్యకర్తలు అలుపెరగని పోరాటాలు చేశారని అన్నారు. భగత్ సింగ్ లాంటి యువ కిషోరాలు నమ్మిన సిద్ధాంతం కోసం ఉరి కొయ్యలను ముద్దాడారని గుర్తు చేశారు. ఆనాటి నుండి నేటి వరకు పీడిత ప్రజల పక్షాన నిలబడింది ఎర్రజెండా నేనని, ఎర్రజెండాల పని అయిపోయిందని అవహేళన చేసిన వారికి ఈ శతవసంత ఉత్సవాల బహిరంగ సభ ఒక గుణపాఠం కావాలని అన్నారు. 40 దేశాల నుండి కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులు, మేధావులు కవులు కళాకారులు ఉత్సవ ముగింపు సభకు తరలివస్తున్నారని, ఈ బహిరంగ సభను మరింత ఎరుపెక్కించేందుకు తమ తమ ప్రాంతాల నుండి కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. 5 లక్షల మందితో ఖమ్మం కేంద్రంగా జరిగే ఉత్సవాల ముగింపు సభ దేశానికే గర్వకారణం కానుందని, ఎర్ర జెండా నీడలో ఆమరులైన ప్రతి ఒక్కరికి ఈ శతవసంత ఉత్సవం అంకితం కావాలని ఆకాంక్షించారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే శత ఉత్సవాలు ముగింపు బహిరంగ సభ జయప్రదం చేయాలని కోరుతూ ఈనెల 17,18న సిద్దిపేట టౌన్, కోహెడ, హుస్నాబాద్ ప్రాంతాలకు సిపిఐ ప్రచార జాత రానున్నట్లు ఈ జాతకు సీపీఐ మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, జిల్లా కార్యదర్శి మంద పవన్ లు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, కత్తుల భాస్కర్ రెడ్డి, నంగి కనకయ్య, పొన్నబోయిన మమత, సుంకోజు రజిత, గూడెపు సుదర్శన్, పొన్నబోయిన మహేందర్, ఆత్మకూరి హరిక్రిష్ణ, శ్రీరాం మహేష్, సీతారాములు, ప్రేమ్ కుమార్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# టీఆర్పీలో పలువురి చేరిక

**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు బుధవారం లింగాలఘణపూర్ మండలలోని వివిధ గ్రామాల నుంచి టీఆర్పీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదరి సతీష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ సంస్థాగత నిర్మాణంలో ప్రతి కార్యకర్త భాగస్వాములు కావాలి అన్నారు. నాయకులు, కార్యకర్తలు అంకిత భావంతో పనిచేసి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలిని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో బొంకురి ఆనంద్, ఆకుల నరసింహులు, మేడ నర్సయ్య, సోమ వెంకటేష్, గటగల్లానర్సయ్య, మహేశ్వరం వెంకటేష్, నక్క యాకయ్య ఉన్నారు. కార్యక్రమంలో టీఆర్పీ పార్టీ జిల్లా నాయకులు మంద దిలీప్, బొంకురి రమేష్, ఎండీ సిరవుదిన్, ఎండీ అలీ ఉద్దీన్, తోమాల హరీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ కూలీల సమస్యలు పరిష్కరించాలి

- **ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలి**
- **వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శశిధర్**

**చేర్యాల, మన చౌరాస్తా :** వ్యవసాయ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర చట్టం చేయాలని ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి కూలీలకు రోజుకు 600 రూపాయల కూలీ ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి రాళ్ల బండి శశిధర్ అన్నారు. బుధవారం రోజున చేర్యాలలోని స్థానిక సంఘం కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం చేర్యాల మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు గుండ్ర రవీందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన శశిధర్ మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు గ్రామీణ పేదలకు గ్రామాలలో ఉపాధి లేక పట్టణ ప్రాంతాలకు వలస వెళ్తున్నారని ఎలాంటి సమగ్ర చట్టం లేకపోవడం మూలంగా గ్రామీణ ప్రాంతాలలో కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వ్యవసాయ కార్మికులకు సంక్షేమ పథకాలు అందడం లేదని ఇండ్లు ఇండ్ల స్థలాలు పెన్షన్లు కనీస సౌకర్యాలు కూడా లేకుండా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు 50,60 రోజులు మాత్రమే పనులు దొరుకుతున్నాయని దీనివలన కూలీలు పనులు దొరకక అర్ధాకలితో జీవిస్తున్నారని, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పెరిగిన ధరల కనుగుణంగా ఉపాధీ హామీ పథకంలో 200 రోజులకు పని దినాలు పెంచాలని, రోజు కూలి 600 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాలని ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తాడూరి రవీందర్ నాయకులు మండల కార్యదర్శి గొౌరె శ్రీనివాస్, మల్కానీ ఎల్లయ్య, జీడాల చంద్రయ్య, తాడూరి నర్సింలు,పండుగ బాలమని,గర్నేపల్లి చంద్రం, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందుడి స్ఫూర్తితో ముందుకు సాగాలి

## వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, మన చౌరాస్తా :** వరంగల్ పోతన ఆడిటోరియంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలలో భాగంగా స్వామి వివేకానందుని జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి పాల్గొని వివేకానందుని చిత్రపటానికి పూల మాలలు సమర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద యువతి యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత దేనికి భయపడ కూడదని, ప్రతి సమస్యను ధైర్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులను గౌరవించి ప్రేమ చూపాలని, యువతీ యువకుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని , ఈ క్రీడల్లో పోటీల్లో పాల్గొనే పిల్లల్లో ఆత్మస్థిత్యం



ఎక్కువగా ఉంటుందని, విద్యార్థి దశ నుండి క్రీడలు పిల్లలకు ఎంతో మేలుచేశాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపొందిన పిల్లలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో క్రీడల అధికారి




అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ భుజంగారెడ్డి సైన్స్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, జాతీయ యువజన అవార్డు గ్రహీత శ్రీకాంత్, జాతీయ జానపద కళాకారుడు ఆకులపల్లి కరుణాకర్ రాజేందర్ మౌనిక పాల్గొన్నారు.

## డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఏర్పాటు చేసిన జిల్లా నార్కోటిక్ కమిటీ మీటింగ్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. మాదక ద్రవ్యాల రవాణా, నియంత్రణ నివారణ పట్ల అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు, కాలేజీల, ప్రాంగణంలో విద్యార్థులకు మత్తు పదార్థాల విక్రయిస్తున్న వారిని కనిపెట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో స్ఫూర్తి కార్యక్రమంలో నార్కోటిక్ అధికారులను భాగంచేసి విద్యార్థిని విద్యార్థులకు అవేర్నెస్ కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో డీసీపీ ఈస్ట్ జోన్ అధికారి అంకిత్ కుమార్ సక్వాల్, వరంగల్, నర్సంపేట, వర్ధన్నపేట ఏసీపీలు శుభం, రవీందర్ రెడ్డి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## సీఎంను కలిసిన ఎమ్మెల్యే దొంతి

**హైదరాబాద్, మన చౌరాస్తా :** హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. రహదారులు, నీటి వనరులు, విద్యా సంస్థల అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి వివరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ పీఆర్వో మోహన్‌కృష్ణకు ప్రశంసలు

**హనుమకొండ, మన చౌరాస్తా :** తెలంగాణ పోలీస్ సురక్ష ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ పి. ఆర్. ఓ లకు హైదరాబాద్ సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలో మూడు రోజుల పాటు శిక్షణ శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో శిక్షణ పూర్తి చేసిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పి.ఆర్.ఓ మన్నవ మోహన కృష్ణ అభినందిస్తూ రాష్ట్ర తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐజీ ఎం.రమేష్ రెడ్డితో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

